RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 299

మంగళవారం
నవంబర్ 04, 2025

పేజీలు : 6
వెల : రూ.3-00



అవినీతికి పాల్పడ్డ డాక్టర్లును సస్పెండ్ చేయాలి

4లో..

# ‘మృత్యు’ టిప్పర్!

- ☐ ఆర్టీసీ బస్సుపైకి దూసుకొచ్చిన కంకర లోడ్ టిప్పర్
- ☐ రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ సమీపంలో ఘటన
- ☐ 21 మంది మృతి..!?..ఘటనపై ప్రముఖుల దిగ్భ్రాంతి
- ☐ మృతుల కుటుంబాలకు రాష్ట్ర సర్కారు రూ.7 లక్షల పరిహారం





**వేద న్యూస్, రంగారెడ్డి:**

రంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల మండలంలోని మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో 21 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 72 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. ఈ ఘటన



సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో హైదరాబాద్ – బీజాపూర్ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

**– బస్సు ప్రమాదం తీవ్రంగా కలిచి వేసింది: సీఎం**

చేవెళ్ల మండలంలో మీర్జాగూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలిచి వేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద ఘటనా స్థలంలో దృశ్యాలు బాధ కలిగించాయని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన పరిహారంతో పాటు అన్ని రకాలుగా సాయం అందించే చర్యలు చేపట్టాలని మంత్రులు, అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినపుడు ఆర్టీసీ తరఫున అందించే బీమాతో పాటు బాధిత కుటుంబాలకు భరోసా నిచ్చే చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు.

**– సర్కారు తరఫున రూ.5 లక్షలు, ఆర్టీసీ నుంచి రూ.2 లక్షలు**

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల పరిహారం,ఆర్టీసీ తరఫున రూ. 2 లక్షల పరిహారం ఇస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు.

**– ఘటనపై రాష్ట్రపతి దిగ్భ్రాంతి**

బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో అనేక మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన హృదయపూర్వక సానుభూతి తెలుపుతూ గాయపడిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని పేర్కొన్నారు.

**– మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది: పొన్నం**

చేవెళ్ల ఘటనపై విచారణకు ఆదేశించామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. క్షతగాత్రులకు అవసరమైన మెరుగైన చికిత్స అందిస్తున్నామని స్పష్టం చేశారు.

## విద్యార్థుల కోసం అక్షయపాత్ర మరో ముందడుగు



- నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు గ్రీన్‌ఫీల్డ్ కిచెన్
- రెండెకరాల్లో నిర్మాణం..నవంబర్ 14న భూమిపూజ

వేద న్యూస్, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల ఆరోగ్యకర భవిష్యత్తు కోసం అక్షయపాత్ర ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మించనుంది. ఈ క్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, నవంబర్ 14న జరగనున్న భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించారు.

ఎన్కేపల్లిలో రెండెకరాల విస్తీర్ణంలో ఈ కిచెన్ నిర్మాణం చేపట్టబడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఒక్కో విద్యార్థికి ప్రభుత్వం రూ.7 చొప్పున చెల్లిస్తుండగా, నాణ్యత ప్రమాణాలను కాపాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ రూ.25 వరకు వ్యయం చేయనుంది. ప్రభుత్వ నిధులకు అదనంగా అయ్యే ఖర్చును సంస్థ స్వయంగా భరిస్తూ, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల సాయంతో ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. గత ఏడాది నుంచే కొడంగల్‌లోని 312 ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం విజయవంతంగా నడుస్తోంది. ప్రతి రోజు ఉదయం దాదాపు 28 వేల మంది విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఈ చర్యకు తల్లిదండ్రులు, గ్రామస్థులు ఉత్సాహంగా స్పందిస్తున్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ సొంత వనరులతో అమలు చేస్తున్న ఈ పథకం, ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా మారుతోంది. విద్యార్థుల పోషకాహార లోపాన్ని తగ్గించడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది.




## ఉప ఎన్నికపై కాంగ్రెస్ సమీక్షా సమావేశం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, బూత్ పరిశీలకులతో ఈ సమీక్షా కార్యక్రమం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వ్యూహాలపై దృష్టి సారించింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కొండా సురేఖ, ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథన్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు. అదనంగా ఎంపీలు, ఎమ్మెల్యేలు, చైర్మన్‌లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఉప ఎన్నికల నిర్వహణ, బూత్ స్థాయి బలపరిచే చర్యలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశం ద్వారా ఉప ఎన్నికల్లో పార్టీ విజయానికి అవసరమైన వ్యూహరచన, స్థానిక బలహీనతల సవరణ, బూత్ మేనేజ్‌మెంట్ పట్ల నాయకులకు మార్గదర్శకత్వం ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది.

# వెనుకడుగు వేయం

- ఎట్టి పరిస్థితుల్లో ‘ఎస్ఎల్‌బీసీ’ పూర్తి చేస్తాం
- ఈ సారి కంప్లీట్ చేయకపోతే ప్రజలు క్షమించరు
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనుల కోసం చేపట్టిన సర్వే పరిశీలన
- నాగర్ కర్నూల్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన


**వేద న్యూస్, డెస్క్:**



“ఇక మేము వెనుకడుగు వేయము. ఎన్ని అడ్డంకులొచ్చినా తొలగించుకుంటూ ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం. ఈసారి పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు” అని సీఎం పేర్కొన్నారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అచ్చంపేట మండలం మన్నెవారిపల్లిలో నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తల నేతృత్వంలో హెలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ సర్వేను హెలికాప్టర్ ద్వారా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి

మిగతా 4వ పేజీలో..

## అంతర్జాతీయ గుర్తింపు సాధించిన మంత్రి సీతక్క



**వేద న్యూస్, డెస్క్:**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించిన మంత్రి సీతక్కకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ మహిళా నాయకత్వ వేదిక ‘వైటల్ వాయిస్ గ్లోబల్ ఫెలోషిప్ సదస్సులో పాల్గొనాల్సిందిగా ఆమెకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ప్రపంచవ్యాప్తంగా మహిళా నాయకత్వం, సామాజిక మార్పు, ప్రజాసేవల రంగాల్లో విశేష కృషి చేస్తున్న నాయకులను ఈ సదస్సు ఆహ్వానిస్తుంది. మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం సీతక్క చూపుతున్న కృషిని గుర్తించి ఈ గౌరవం అందజేయడం విశేషం. ఈ నెలలో నెదర్లాండ్స్‌లో జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న మహిళాశిశు సంక్షేమ కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి చొరవల గురించి సీతక్క వివరిస్తారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలు అంతర్జాతీయ వేదికపై ప్రతిధ్వనించడం పట్ల మంత్రిత్వ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - మంత్రి అనిత

**వేద న్యూస్, నక్కపల్లి :**



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి అనిత తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలోని నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల విన్నపాలను స్వీకరించారు. ప్రజా దర్బార్‌లో

మిగతా 3వ పేజీలో..

## జమ్మికుంటలో ఎండోక్రైనాలజిస్ట్ వైద్య సేవలు

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణ, మండల, పరిసర ప్రాంత ప్రజలకు ఎండోక్రైనాలజిస్ట్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్ అమ్మ ఆస్పత్రిలో ఎండోక్రైనాలజిస్ట్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు సదరు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ బొజ్జం సంతోష్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ ఓరుగంటి రఘుపతి ఎండీ డీఎం ఉస్మానియా, కేజీహెచ్..షుగర్, థైరాయిడ్, హార్మోన్స్ బీపీ సమస్యలకు సంబంధించి చక్కటి వైద్యాన్ని పేషెంట్స్‌కు అందించనున్నారు. ప్రతి 1వ, 3వ ఆదివారం నిపుణులైన సదరు వైద్యుడుఅందుబాటులో ఉంటారని, కావున జమ్మికుంట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోంది

3లో..

# చెక్కుల పంపిణీ



**వేద న్యూస్, టేక్మాల్:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు టేక్మాల్ మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ రైతు వేదికలో లబ్ధిదారులకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ అధ్యక్షతన పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడుతూ దామోదర్ రాజనర్సింహ సహకారంతో కళ్యాణ లక్ష్మి మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా మంజూరు అవుతున్నాయని తెలిపారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ మజహర్ డైరెక్టర్లు పులి సత్యం, పాపయ్య, చిన్న మల్లేశం, సంగమేశ్వర్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర గౌడ్ కాంగ్రెస్ నాయకులు భూమిరెడ్డి ,రామచందర్ ,భిక్షపతి, పులి రవి, రవి బాబు,ఎల్లయ్యా,ఖలీల్, కొట్టి ప్రవీణ్ , వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ ,హరి ప్రసాద్, శ్రీకాంత్ ,యూత్ నాయకులు సాయి శేషు గౌడ్, వసీం , తదితరులు పాల్గొన్నారు.

# నా కొడుకుకు ప్రాణభిక్ష పెట్టండి..!

## – ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు



**వేద న్యూస్, ముస్తాబాద్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గడప మాధవి – బాలకృష్ణ దంపతులకు ఒక కొడుకు ఒక కూతురు కలరు. కొడుకు విగ్నేష్, మహర్షి స్కూల్ లో 6 వ తరగతి చదువుతున్నాడు. విగ్నేష్ కు రెండవసారి లివర్ ఆపరేషన్ ముస్తాబాద్ లోని పీపుల్స్ ఆసుపత్రిలో బుధవారం రాత్రి జరగనుంది. ఈ కుటుంబం వద్ద డబ్బులు లేకపోవడంతో ఆర్థిక సహాయం కోసం తల్లి మాధవి దాతలను కోరుతుంది. ఈ దంపతులకు తల్లి, తండ్రి లేరు. బాలకృష్ణ దంపతులు నిరుపేద కుటుంబానికి చెందినవారు. ఐడియా కంపెనీలో సిమ్స్ సేల్స్ చేస్తూ భార్య పిల్లలను పోషించుకుంటున్నాడు. రెక్కాడితే డొక్కాడని కుటుంబం వీరిది. ఉండడానికి ఇల్లు కూడా లేదు. ఈ క్రమంలో కొడుకు విగ్నేష్ కు 3 సంవత్సరాల వయసులో లివర్ వ్యాధి సోకింది. అప్పుడు వైద్యం కోసం, లివర్ సర్జరీ కోసం దాదాపు 8 లక్షల వరకు అప్పులు చేసి సర్జరీ చేయించారు. మళ్లీ కొన్ని నెలల నుండి విగ్నేష్ అనారోగ్యానికి గురికాగా మళ్లీ వైద్యులు లివర్ ఆపరేషన్ చేయాలని సూచించారు. ఆపరేషన్ కు 3 లక్షల పైన ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అప్పుడు జరిగిన సర్జరీకి తెచ్చిన అప్పులే ఇంకా 5 లక్షలు ఉందని మాధవి రోదిస్తూ తెలిపింది. విగ్నేష్ అనారోగ్యానికి గురికాక ముందు ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో అప్పులు చేసి ఇల్లు కట్టుకోవడం జరిగింది. బ్రతకడానికి కష్టంగా ఉండగా సొంత ఇంటి కల నిజమైందని సెల్ఫోన్ సిమ్ములు అమ్ముతూ హోమ్ లోన్ ఈఎంఐ లు కట్టుకుంటున్నారు. ఈ క్రమంలో విగ్నేష్ కు మళ్ళీ లివర్ వ్యాధి సోకడంతో వైద్య ఖర్చు లేక ఈ దంపతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కొడుకు ఆపరేషన్ కోసం ఆర్థిక సహాయం అందించాలని దాతలను ఈ దంపతులు వేడుకుంటున్నారు. మాధవి సెల్ ఫోన్ పే 9133934308 నెంబర్ కు నేరుగా దాతలు సహాయం అందించాలని కోరుతున్నారు.

# జర భద్రం..!



**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటమండలములోని రేపాక గ్రామము లో గత రెండు నెలల క్రితం పెళ్ళికి వచ్చి ఒక అబ్బాయి వివాహ పనుల నిమిత్తం రేపాక నుండి గుండారం వెళుతుండగా రోడ్డు పక్కనే కట్టేసిన బర్రె ను ద్విచక్ర వాహనం డి కొట్టగా రెండు నెలల పాటు వైద్యం చేపించినా కూడా పలితం దక్క లేదు.కానీ మళ్ళీ అదే తప్పు ఇలా రోడ్డు పై కొంతమంది రైతులు రేపాక నుండి కిష్టాపూర్ వెళ్ళే దారిలో బర్రె లను కట్టేసి అదే తప్పు చేస్తున్నారు. మీరు ఇలా కట్టేసి ఉంచి మీరు పోతారు కానీ ఆ పశువుకు ఏమి తెలుసు ఇది రోడ్డు నేను అడ్డంగా రాకూడదు నాకు ఒక తాడు ఉంది అని.కానీ మనం మనుషులం ఆ తప్పు చేయకూడదు ఇంకొకరి కుటుంబం లో రోదనలు చీకటి పాలు చేయకుండా ఉండటం మనం మంచిగా ఉందాం ఇంకొకరిని మంచిగా ఉంచుదాం..చాలా సార్లు చూసే ఉంటారు ప్రమాదాలు కూడా జరిగే ఉంటాయి కానీ ఆచరణలో మాత్రం మరిచి పోతువుంటారు. ప్రణాళమిదికి తెచ్చుకుంటారు. ఇంకొందరు ప్రాణాల మీదకి తెస్తారు.

# స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలి

## – ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి వినతిపత్రం అందజేత



**వేద న్యూస్, వేములవాడ:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజురీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. 2023–2024విద్యాసంవత్సరం 2100కోట్లు,2024 –2025 విద్యాసంవత్సరం –2100 కోట్లు ,2025–2026. విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజులు, అలాగే గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయి. మొత్తం 10,500 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజమాన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు –300 కోట్లు, దీపావళి –900 కోట్లు నవంబర్ నెలలో –300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాటిలో 300కోట్లు చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించలేదు. ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు.ప్రభుత్వ కళాశాలలో, హస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారు. ఇంకోప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలి. కావున మీరు ప్రభుత్వంతో చర్చించి ఫీజులను విడుదల చేయించేలాగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గారు పెండింగ్ బకాయిల విడుదల కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కదారి శివ, నాయకులు భరత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస లక్ష దీపోత్సవ ఆకాష్ దీప్



**వేద న్యూస్, టేక్మాల్ :**

కార్తీక మాస లక్ష దీపోత్సవ ఆకాష్ దీప్ కార్యక్రమం కార్తీక పౌర్ణమి 5వ తేదీన (ఇరాక్ పల్లి మేఘా నాయక్ తాండ గుంప)దగ్గర శ్రీ దేవిదాస్ మహారాజ్ అద్వర్యంలో ఆకాష్ దీప్ లక్ష దీపోత్సవం కార్యక్రమం పూజా సమయం సాయంత్రం 5:గంటలకు నుండి:8:00గంటలకు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పౌరాదేవి శేఖర్ మహారాజ్ పౌరాదేవి శివ మహారాజ్ కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్ ముంగి దేవగిరి మహారాజ్ విచ్చేస్తున్నారు. కావున భక్తులు, గ్రామ ప్రజలు, నాయకులు పెద్ద ఎతున రావాలని కోరారు. అన్నదానం కార్యక్రమం సాయంత్రం8:00 గంటలు నుండి9:00 గంటలు వరకు జరుగుతుందని ఇరకపల్లి దేవిదాస్ మరాజ్ తెలిపారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే



**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.


# దాతృత్వాన్ని చాటిన మరిపెడ సీఐ



**వేద న్యూస్, మరిపెడ:**

పోలీస్ లు లాఠీలకు పని చెప్తూ దోషుల పట్ల కటినంగా ఉండటమే కాదు..పేదరికాన్ని చూసి చలించే హృదయాన్ని కలిగి ఉంటారని నిరూపించారు మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్.. మరిపెడ మండలం సీతారాం పురం పాఠశాలలో చదివే విద్యార్థులు రోజు షూస్ లేకుండా కాలి పాదాలతో పాఠశాలకు వెళ్తున్నారని సమాచారం అందుకున్న మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ వెంటనే పాఠశాలకు చేరుకున్నారు. పేదరికంలో ఉన్న పిల్లలను చూసి చలించిన సీఐ సాబ్ 130 విద్యార్థులకు షూస్ తెప్పించి ఇచ్చి పిల్లల కళ్లలో ఆనందం చూశారు. పాఠశాలకు చేరుకొని పిల్లల పరిస్థితిని విని షూస్ వితరణ చేసిన సీఐ కి ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లి తండ్రులు కృతజ్ఞతలు

# వృద్ధ మహిళ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి చోరీ



**వేదన్యూస్,గంగాధర:**

గంగాధర మండలం కోట్లనర్సింహులపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి దొంగతనం కలకలం రేపింది. స్థానికురాలు వేముజాల సత్తమ్మ ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి పాల్పడ్డాడు.పోలీసుల సమాచారం ప్రకారం రాత్రి సమయంలో ఓ వ్యక్తి సత్తమ్మ ఇంటి ముందు వచ్చి “అమ్మా, తలుపు తెరువు” అని పలికారట. వృద్ధురాలు భయంతో తలుపు తీయకపోవడంతో ఆ వ్యక్తి బలంగా తలుపు కొట్టడంతో తలుపు గడిదెబ్బతిని తెరుచు కున్నది. అనంతరం ముఖానికి మాస్క్ ధరించి లోపలికి ప్రవేశించిన దొంగ, బాధితురాలి మెడలో ఉన్న సుమారు రెండున్నర తులాల బరువైన బంగారు పుస్తెల తాడు మరియు పుస్తెలను కత్తిరించి ఎత్తుకెళ్లాడు. తర్వాత తలుపు బయట నుంచి గడియ పెట్టి అక్కడి నుండి పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలు గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పిర్యాదు మేరకు , ఎస్సై వంశీ కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోంది

## - ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి విమర్శ



**వేద న్యూస్, నిర్మల్ :**

మొంథా తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిన్న మూడు లక్షల మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకునే బదులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాధనంతో షికార్లు, పర్యటనల్లో తలమునకలై ఉన్నారని ఆయన విమర్శించారు. రైతులు తమ పంటలను కోల్పోయి ఆర్థికంగా కుంగిపోతున్న సమయంలో, వారికి ఊరట కలిగించాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసిందని మహేశ్ రెడ్డి అన్నారు. "ప్రభుత్వం మాటలకే పరిమితమైపోతోంది. నేలపై ఒక్క రూపాయి సాయం కూడా రైతులకు చేరడం లేదు. ఇది ప్రజాస్వామ్యానికి అవమానం, రైతులపై అన్యాయం," అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాను కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకూ కనీసం రూ.30,000 పరిహారం తక్షణమే ప్రకటించాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలిలో కలిసిపోయాయి. బకాయిలు విడుదల చేయకపోవడంతో రైతులు అప్పుల బారిన పడుతున్నారు. రుణమాఫీ, పంట బీమా, నష్టపరిహారం అన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయి," అని బీజేపీ నేత తీవ్రంగా విమర్శించారు. రైతు కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతున్న నేపథ్యంలో, ప్రభుత్వం పంట నష్టాల అంచనాలు వేగంగా పూర్తి చేసి, నష్టపోయిన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నష్టపరిహారం జమ చేయాలని సూచించారు. "రైతు సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పెద్ద పెద్ద హామీలు ఇచ్చినా, వాటిని అమలు చేసే ఉద్దేశం కనిపించడం లేదు. ఇది రైతుల విశ్వాసానికి చేసిన ద్రోహం," అని ఆయన అన్నారు. "ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ భారీ ఉద్యమాలు చేపడుతుంది. రైతుల కోసం, వారి హక్కుల కోసం మేము ఏ స్థాయికైనా వెళ్తాం" అని మహేశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## - మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**



రైతుల మేలు కోసమే కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ నాయక్ అన్నారు. సోమవారం ఆమనగల్లు,లక్ష్మీదేవిగూడెం లో ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేటప్పుడు ఆరబెట్టుకొని, తేమ శాతం లేకుండా తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఐకెపి సెంటర్లలో ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసిఎస్ సైదులు, ఏపిఎం నాగలక్ష్మి ఏఈఓ నితిన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పిల్లల సందీప్ నాయుడు, సందర్భంగా అధ్యక్షురాలు నాగమణి, చేన్నబోయిన లక్ష్మి, రేణుక, ముత్యాల సరిత తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత పరికరములు పంపిణీ

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో దివ్యాంగులకు ఉపకరణాలు, సహాయ పరికరములు ఉచిత పంపిణీ చేయుటకు అర్హులైన వారి ఎంపిక కొరకు క్యాంపులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, వేములవాడ శాసనసభ్యులు విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఆదేశాలతో అలింకో సంస్థ ఏడిఐపి, ఆర్బిఐ పథకం ద్వారా దివ్యాంగులకు తెలంగాణ వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ సంయుక్త భాగస్వామ్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు అలాగే వయోవృద్ధులకు ఉపకరణాలు సహాయక పరికరాలు ఇచ్చుటకు గుర్తింపు కోసము బోయినిపల్లి మండలంలో రైతు వేదిక వద్ద క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు నందు దాదాపు 400 మంది హాజరై వారి పేర్లను నమోదు చేసుకుని అర్హత గల పరికరల కోసం దరఖాస్తులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పి లక్ష్మిరాజాం, ఎంపీడీఓ జయశీల, సీడీపీఓ సౌందర్య ,ఏసీడీపీఓ ఎల్ సుచరిత, అలీంకో సిబ్బంది. మండల్ సూపర్వైజర్లలు నిర్మల, శంకరమ్మ, అంగన్వాడీ టీచర్లు డీ హబ్ సిబ్బంది, ఐసిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నూతన గృహప్రవేశం

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలనలో జాగిరి రమేష్, తన నూతన ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ చైర్మన్ కూస రవీందర్, రాజన్న సిరిసిల్ల జిల్లా జనరల్ సెక్రెటరీ మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, రాజన్న సిరిసిల్ల జనరల్ సెక్రెటరీ జంగం అంజయ్య, ఎండి బాబు, ఏనుగుల కనకయ్య, సంబ లచ్చయ్య, ఏనుగుల ప్రశాంత్, రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కౌడగాని వెంకటేష్, తాజా మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి అల్వాల ధర్మయ్య, జాగిరి వెంకటేష్ గౌడ్, నేరెళ్ల మునీందర్, యముళ్ళ రమేష్, జాగిరి మల్లేశం, పాల్గొన్నారు.

# వోపా నూతన కార్యవర్గం ఎన్నిక

**వేద న్యూస్, జమ్మికుంట:**




వోపా(విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) హుజురాబాద్ నియోజకవర్గ నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశం జమ్మికుంట చాణిక్య డిగ్రీ పీజీలో సోమవారం జరిగింది. జిల్లా వోపా ఎన్నికల అధికారిగా వేములవాడ మధుసూదనాచారి, ముఖ్య అతిథులుగా జిల్లా వోపా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలి పెల్లి శంకరయ్య, గాలిపెల్లి బ్రహ్మాచారి, లింగన్నపేట సత్యం హాజరయ్యారు. మీటింగ్‌లో వోపా హుజురాబాద్ నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని (2026-2028) సంవత్సరాల కాలానికి గాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్ట నాగభూషణాచారి. ప్రధాన కార్యదర్శి గా మునిగంటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ విజయగిరి తులసి దాసు, ఉపాధ్యక్షులుగా మామిడోజు సదానంద చారి, తాటికొండ భద్రాచారి, కార్యదర్శులుగా వడ్లూరు సత్యనారాయణ, పెద్దప్యాట ఇందు మూర్తి, ఆర్థిక కార్యదర్శిగా రంగు ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటికొండ శ్రీనివాస్, సలహాదారులుగా చిట్టి మల్ల మల్లికార్జున్, కట్ట రాజా వీరాచారి, ప్రత్యేక ఆహ్వానితులుగా రాంపల్లి రాజయ్య, శ్రీరామోజు సందీప్, కార్యవర్గ సభ్యులుగా మునిగంటి సుధాకర్, మామిడోజు సత్యనారాయణ, ముత్తోజు బిక్షపతి, కలికోట జయప్రకాష్ ,విజయగిరి ఈశ్వరయ్య, పెద్దప్యాట సతీష్, ముడుపు రాజేష్, వల్లము పట్ల ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి వోపా సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# అందరిపై దేవుడి ఆశీస్సులుండాలి

## - మల్లికార్జునస్వామికి బీఆర్ఎస్ నేత నరేశ్ దంపతుల పూజలు

**వేద న్యూస్, వరంగల్:**



తన వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు మైనాల నరేష్ సోమవారం ఐనవోలు మల్లికార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, పార్టీ బలోపేతం, రాష్ట్రం అభ్యున్నతి కోసం భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ అందిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. అందరూ బాగుండాలని, అందరికీ ఆశీర్వాదాలు అందజేయాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్టు పేర్కొన్నారు.

# 6 నుంచి 9 వరకు 'బట్టర్‌ఫ్లై' సర్వే

## - ఏటూరునాగారం వైల్డ్ లైఫ్ సాంక్చువరీలో..
## - ఔల్స్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్, బీసీఎస్, మోత్ సొసైటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో..

**వేద న్యూస్, వరంగల్:**




ఈ నెల 6 నుంచి 9 వరకు ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యంలో బట్టర్ ఫ్లై(సీతాకోకచిలుక), మోత్(పట్టుపురుగు)లపై సర్వే నిర్వహించనున్నట్టు ఔల్స్ వారు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఔల్స్, డబ్ల్యూడబ్ల్యూఎఫ్, బీసీఎస్, మోత్ సొసైటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఈ సర్వే చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. 6వ తేదీ(గురువారం) డీఎఫ్‌వో ఆఫీసు ములుగు వద్ద ఓరియెంటేషన్ ఉంటుందని, 7,8,9 తేదీల్లో సర్వే ఉంటుందని వెల్లడించారు. అనుభవజ్ఞులైన సర్వేయర్లకు ప్రాధాన్యత ఉంటుందని, 10 శాతం సీట్లు ఫస్ట్ టైమ్ సర్వేయర్లకు రిజర్వ్ చేసినట్టు స్పష్టం చేశారు. ఈ సర్వేకు సంబంధించిన మరిన్ని పూర్తి వివరాలను ఇందారం నాగేశ్వరరావు 9985549900, కృష్ణవేణి 7382619346 నంబర్లలలో సంప్రదించి తెలుసుకోవచ్చని సూచించారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

## - ముఖ్య అతిథిగా హాజరైన పొన్నం అనూప్

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని సూరారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇళ్లలో సోమవారం గృహప్రవేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పొన్నం అనూప్ గౌడ్ వచ్చారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సింగవేన మానస మాట్లాడుతూ.. తనకు ఇందిరమ్మ ఇల్లు రావడం సంతోషంగా ఉందని, తన సొంత ఇంటి కళ నెరవేరినందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ మండల పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజీ, కాంగ్రెస్ సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు బచ్చు శ్రీధర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ సుమన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ బచ్చు బాపురావు, ప్రవీణ్, మొలుగురి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం - మంత్రి అనిత

నాలుగు మండలాల ప్రజలు పాల్గొని తమ సమస్యలను మంత్రి ముందు ఉంచారు. తాగునీరు, రహదారులు, విద్యుత్, గృహనిర్మాణం, పింఛన్లు, సంక్షేమ పథకాల లబ్ధి వంటి అంశాలపై వచ్చిన వినతులను మంత్రి శ్రద్ధగా పరిశీలించారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా దర్బార్ నిర్వహణ ద్వారా ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతోందని, ఇది ప్రజలతో ప్రభుత్వాన్ని దగ్గర చేసే వేదికగా మారిందని అనిత పేర్కొన్నారు. అంతకుముందు నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో 'స్వర్ణాంధ్ర 2047' నియోజకవర్గ అభివృద్ధి యాక్షన్ ప్లాన్, పీ 4 కేంద్రంను మంత్రి ప్రారంభించారు. ఈ కేంద్రాలు గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా కీలక పాత్ర పోషిస్తాయని ఆమె తెలిపారు. ప్రజా దర్బార్‌లు ప్రభుత్వ బాధ్యతను మరింత బలోపేతం చేస్తాయని, ప్రతి సమస్యకు సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అనిత హామీ ఇచ్చారు.



వేద న్యూస్

మంగళవారం నవంబర్ 04, 2025

# అవినీతికి పాల్పడ్డ డాక్టర్లును సస్పెండ్ చేయాలి

**– ఏఐఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్**



**వేద న్యూస్, కరీంనగర్:**

కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ , డాక్టర్లపై వచ్చిన ఆరోపణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రూ.4.50 కోట్ల రూపాయల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేసి ఆ డబ్బులను రికవరీ చేయించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బద్రి నేత కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు అనంతరం ఏఐఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు శేఖర్ మాట్లాడుతూ ఈ అవినీతిపై హైదరాబాద్ లోని ?తెలంగాణా ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పిర్యాదు చేస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లా జనరల్ హాస్పిటల్లో 2021 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి అక్రమాలపై అప్పటి బి.ఎం.హెచ్.ఓ లలితదేవి ఎంక్వయిరీ రిపోర్టు ప్రకారం అప్పటి సూపరింటెండెంట్ కృష్ణప్రసాద్, ఇతర డాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 4.50కోట్లు కు ఎలాంటి బిల్లులు, రసీదులు మరియు ఓచర్సు లేవని అన్నారు. జనరల్ హాస్పిటల్ ఐసీఐసీఐ, ఐవోబీ మరియు యూనియన్ బ్యాంకు యొక్క 2021 నుంచి 2024 వరకు సమగ్రంగా ఆడిట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 2021 నుంచి 2024 వరకు ఎంక్వైరీ ఆఫీసర్ ఇచ్చిన రిపోర్టులో హాస్పిటల్ యొక్క హెచ్ డి ఎస్ నిధులు, కాయకల్ప నిధులు, టీవీవీపీ, టీఎస్ఎంఎస్ఐడీసీ, హాస్పిటల్ నిర్వహణకు ఉపయోగించే వాహనాలకు డీజిల్, పెట్రోల్ అయిన ఖర్చులు దాదాపు 4.50 కోట్ల రూపాయలు, వీటికి ఎక్కడ కూడా ఓచర్స్, బిల్లులు, రశీదులు, ఎలాంటివి సబ్మిట్ చేయలేదని ఎంక్వైరీ ఆఫీసర్ రిపోర్టులో పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కు అనేక రూపాలలో వచ్చే నిధులలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు . కానీ ఎంక్వైరీ రిపోర్టు ప్రకారం జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్పైన గాని, ఇతర డాక్టర్లపైన గాని ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం బదిలీ మాత్రం చేయడం దుర్మార్గమని అన్నారు. ఇన్ని కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు జరిగినా వాటిని రికవరీ చేయకుండా డాక్టర్లను బదిలీ చేయడం, ఇప్పటికీ కూడా టీవీవీపీకి సూపరింటెండెంట్గా అవినీతి పరుడైన కృష్ణ ప్రసాద్ కొనసాగడం చాలా బాధకరమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి కంప్యూటర్ ఆపరేటర్ను సస్పెండ్ చేయడం, ఉద్యోగం నుండి తొలగించడం జరిగిందనీ తెలిపారు. కలెక్టర్ జోక్యం చేసుకుని సూపరింటెండెంట్ కృష్ణ ప్రసాద్ను, డాక్టర్లు అజయ్ కుమార్, మహ్మద్ అలీం, రత్నమాల, శ్రీనివాస్, జ్యోతి, నవీనలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# శాశ్వత చర్యలు చేపట్టాలి

**వేద న్యూస్, శివనగర్:**



ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఖిలా వరంగల్ ప్రాంతంలోని శివనగర్ 80 ఫీట్ల రోడ్డులో దెబ్బతిన్న నాలా కల్వర్ట్ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల వల్ల దెబ్బతిన్న మౌలిక వసతులను త్వరితగతిన పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డ్రెయినేజ్ వ్యవస్థలో లోపాలు లేకుండా, వర్షపు నీరు సులభంగా పారే విధంగా తగిన శాశ్వత చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరలా తలెత్తకుండా అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఎంజీఎం సూపరిండెంట్

**వేద న్యూస్, వరంగల్:**



వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన డా. పి.హరీష్ చంద్రా రెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

# ఆశ్రమ పాఠశాలలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన

**వేద న్యూస్, పార్వతిపురం మన్యం జిల్లా :**



గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నూతనంగా రూ.2 కోట్ల 75 లక్షలతో పీఎం జన్ మన్ నిధులతో మంజూరైన పాఠశాల భవన నిర్మాణ పనులకు సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు ఉన్నతమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో అదనపు భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల వద్దకు వెళ్లి వారి యొక్క విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. శ్రద్ధగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, ఏఎంసి వైస్ చైర్మన్ గౌరీ శంకర్, నియోజకవర్గ మహిళ కార్యదర్శి వెంపటాపు భారతి, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు మండంగి భూషణరావు, మాజీ మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, మాజీ ఎంపిటిసి మండంగి ప్రసాద్, నాయకులు చిన్న, కొండలరావు, హితీష్ కుమార్, రామకృష్ణ, జమ్మయ్య, శాంతి కుమారి, రామారావు, సాంబమూర్తి, సీతారాం, గుంజన్న, భాస్కర్ రావు, వల్లభరావు, మనోహర్, జనార్ధన్, కోటి, అప్పలస్వామి, కామేష్, జయంత్, లక్ష్మణరావు, బాలు, మన్మధ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి



**– మేయర్ గుండు సుధారాణి**

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో గల మత్తడి ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం వరంగల్ పరిధి లోని శివ నగర్ పల్లవి హాస్పిటల్ ప్రాంతం, చిన్న వడ్డేపల్లి చెరువు, రామన్న పేట గాంధీ బొమ్మ ప్రాంతం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ వరంగల్ శివనగర్ ప్రాంతంలో పర్యటించి ఇక్కడ నిర్మించిన డక్ట్ ను పరిశీలించి మాట్లాడుతూ భారీ వర్షం వల్ల వరద నీరు గమనాన్ని మార్చుకొని( డైవర్ట్ అయి) కాలనీలోకి చేరడం జరిగిందని, అసంపూర్తిగా ఉన్న డక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేసి నీటిని డక్ట్ లోకి పంపించాలని అధికారులకు సూచించారు.చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో పర్యటించి మాట్లాడుతూ చెరువు యొక్క నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందని ఈ పరిస్థితిని నివారించేందుకు ఏలాంటి చర్యలు తీసుకోవాలో ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు వాస్తవ సమాచారాన్ని తెలియజేస్తూ చిన్న వడ్డేపల్లి ప్రాంతంలో వరద నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో మత్తడి వైపు కాకుండా వేరే ప్రాంతంలో అధికారులు ఎల్ బి నగర్ ప్రాంతం ఒక ప్రత్యేక మార్గాన్ని( తూము) ఏర్పాటు చేశారని దీనివల్ల భారీ వర్షం నమోదు అయ్యే క్రమం లో సమీపంలో ఉన్న కాలనీ లతో పాటు మర్రి వెంకటయ్య కాలనీ ప్రాంతాలు ముంపుకు గురి అవుతున్నాయని ఇట్టి చర్యను అరికట్టడానికి మేయర్ కమిషనర్లు అధికారులతో చర్చించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ఇట్టి పరిస్థితి నివారణ కోసం పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి అధికారులతో సమావేశమై చర్చించి నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని చిన్న వడ్డేపల్లి చెరువు మత్తడి వద్ద (సికెఎం సమీపంలో)బ్రిడ్జి పునర్ నిర్మించడం తో పాటు వెడల్పు (విస్తరణ) చేయాల్సిన అవసరం ఉంటుందని ఇందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ ప్రాంతం లో కొన్ని డ్రైన్ లు పొంగి రోడ్లమీద మురికి నీరు ప్రవహిస్తుందని ఏ ప్రాంతాలలో ఈ పరిస్థితి లు ఉన్నాయో గుర్తించి సమగ్ర సమాచారాన్ని అందజేయాలని, ముంపు ప్రాంతాల్లో శానిటేషన్ పనులను నిర్వహించాలని సిఎంహెచ్ఓ ను ఆదేశించారు.ఈ సందర్భంగా

వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం అందించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.నీట మునిగిన గృహాలు, ఆస్తి నష్టం వివరాలను న్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని మేయర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు,ఇరిగేషన్ ఈ ఈ కిరణ్,ఏ సి పి ప్రశాంత్, ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్, సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ పిసిఎల్ కంపెనీ సేవలు ప్రశంసనీయం

**– ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



**వేద న్యూస్, పార్వతిపురం మన్యం జిల్లా:**

పార్వతీపురం ఎన్ పీ సి ఎల్ కంపెనీ పార్వతీపురం నియోజకవర్గానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొన్నారు. ఎన్ సీపి ఎల్ కంపెనీ, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద పార్వతీపురం నియోజకవర్గానికి గతంలో నాలుగు అంబులెన్సులు మంజూరు చేసిందని గుర్తు చేసారు. తాజాగా పార్వతీపురం నియోజకవర్గానికి నాలుగు, పాలకొండ నియోజకవర్గానికి రెండు అంగన్వాడీ కేంద్రాలను మంజూరు చేసిందని చెప్పారు. వెంకంపేట, ఎం. ఆర్. నగరం పెదమరికి, పుట్టూరు నూతన భవనాలకు శంఖుస్థాపనలు కూడా చేసుకున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఆ సంస్థ మేనేజరు ఆంధ్రాకు చెందిన వారు కావడంతో పార్వతీపురం నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని అందుకు ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది కూడా అవకాశం ఉంటే కార్పోరేట్ సామాజిక బాధ్యతగా పార్వతీపురానికి సాయం అందించాలని ఎన్ సీ పిఎల్ యాజమాన్యానికి ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెనుకడుగు వేయం

మీడియాతో సీఎం మాట్లాడారు.

**– 2 దశాబ్దాలుగా పెండింగ్‌లో..**

రెండు దశాబ్దాలుగా పెండింగులో ఉన్న ఈ ప్రాజెక్టును తిరిగి ముందుకు తీసుకెళ్తున్నామని ఆయన తెలిపారు. మిగిలిపోయిన 9.8 కిలోమీటర్ల టన్నెల్ పనుల కోసం శాస్త్రవేత్తలతో పాటు టన్నెల్ నిర్మాణంలో అనుభవం కలిగిన ఆర్మీ అధికారులను చేర్చుకున్నామని వెల్లడించారు. భూగర్భ పరిస్థితులను ఖచ్చితంగా అంచనా వేయడానికి హెలిబోర్న్ సర్వే దోహదపడుతుందని, ఇది 800 నుండి 1000 మీటర్ల లోతులోని రాయి, నీటి ప్రవాహాల స్థితిని ప్రతీ 2.5 మీటర్లకు ఒకసారి గుర్తించగలదని వివరించారు. గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీటిని 3 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో 1983లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు, పదేళ్ల పాటు నిర్లక్ష్యానికి గురైందని ఆయన గుర్తుచేశారు. 44 కిలోమీటర్ల టన్నెల్‌లో 33 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయని, మిగతా పనులను ఆధునిక సాంకేతికతతో పూర్తిచేస్తామని చెప్పారు. విద్యుత్ వినియోగం లేకుండా గ్రావిటీ ద్వారా నీటిని తరలించే ఈ ప్రాజెక్టు దేశంలోనే అత్యుత్తమమని అభివర్ణించారు.

**– డిసెంబర్ 31 నాటికి 'ఆర్అండ్ ఆర్'**

కృష్ణా నదిపై ఉన్న ఇతర ప్రాజెక్టులు బీమా, నెట్టంపాడు, కోయిల్‌సాగర్ వంటి ప్రాజెక్టులు పూర్తికాకపోవడంతో తెలంగాణ తన నీటి హక్కులను వినియోగించుకోలేకపోయిందని ఆయన విమర్శించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా సాగేందుకు మార్లపాడు తాండా, కేశీ తాండా, నక్కలగండి తాండా వాసులకు డిసెంబర్ 31 నాటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు అందజేస్తామని హామీ ఇచ్చారు. "నిధులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు, గ్రీన్ చానెల్ ద్వారా మంజూరు చేస్తాం. ఈ ప్రాజెక్టు తెలంగాణ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.




Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# సునీతమ్మకు అండగా నేనున్నా..!

**- కాంగ్రెస్ వాళ్లకు భయపడాల్సిన అవసరం లేదు.. - నవంబర్ 11న కారు గుర్తుకే ఓటేయాలి - రోడ్‌షోలో కేటీఆర్**



**వేద న్యూస్, హైదరాబాద్ :**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార వేడిని మరింతగా రగిలించినది బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన భారీ రోడ్‌షో. వర్షం కురుస్తున్నా, బోరబండ వీధులు జన సందోహంతో కిక్కిరిసిపోయాయి. పార్టీ వాహనాల ఊరేగింపు, జెండాల ఊపు, డప్పుల శబ్దం, "కారు గెలవాలి" అంటూ మార్మోగిన నినాదాలు ఈ ప్రాంతాన్ని పండగ వాతావరణంలో ముంచేశాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, "బోరబండకు బుల్డోజర్లు రావొద్దంటే, రెండు ఏళ్ల అరాచక పాలన పోవాలంటే, నవంబర్ 11న కారు గుర్తుకే ఓటేయాలి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నిర్లక్ష్యం, అభివృద్ధి నిలిచిపోవడం వంటి అంశాలను ఆయన కఠినంగా విమర్శించారు. ప్రచార ర్యాలీలో పాల్గొన్న ప్రజల ఉత్సాహం కేటీఆర్ మాటలకే సమాధానమైంది. వర్షంలో తడుస్తూ కూడా వేలాదిమంది రోడ్లపై నిలబడి కారు గుర్తుకు జైకారాలు పలికారు. కేటీఆర్ రోడ్‌షోకు స్థానిక మహిళలు, యువత, పార్టీ కార్యకర్తలు భారీగా హాజరై, మాగంటి సునీత అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ప్రజల స్పందన చెబుతోందని పార్టీ నేతలు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల ఆశయాల పునరుద్ధరణ కారు గుర్తు ద్వారానే సాధ్యమవుతుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఉపఎన్నిక వాతావరణం హోరాహోరీగా మారుతుండగా, కేటీఆర్ రోడ్‌షోతో బీఆర్ఎస్ శిబిరంలో కొత్త ఉత్సాహం నింపినట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# టెక్ కంపెనీల్లో కలకలం

డెస్క్ : టెక్ రంగంలో మళ్లీ కలకలం రేగింది. ప్రపంచ వ్యాప్తంగా ఐటీ కంపెనీలు ఉద్యోగులను గణనీయంగా తొలగిస్తున్నాయి. కరోనా మహమ్మారి తరువాత టెక్ రంగం కాస్త కోలుకున్నట్లే కనిపించినా.. ఉద్యోగ కోతలు మాత్రం ఆగడం లేదు. ఈ 2025లోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ టెక్ కంపెనీలు కలిసి 1 లక్ష మందికి పైగా ఉద్యోగులను తొలగించినట్లు లేఆఫ్స్ ఎఫ్‌వైఐ నివేదిక వెల్లడించింది. అమెజాన్, ఇంటెల్, నెస్లే, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు ఈ జాబితాలో ఉన్నాయి. ఇటీవల విడుదలైన ఈ నివేదిక ప్రకారం 2025లో మొత్తం 218 కంపెనీలు తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకున్నాయి. ఫలితంగా ఈ ఏడాదిలోనే 1,12,732 మంది ఉద్యోగులు లేఆఫ్స్ బారిన పడ్డారు. టెక్ దిగ్గజాలు ప్రస్తుతం వ్యయ నియంత్రణ చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. కరోనా అనంతరం వ్యాపార మార్పులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాధాన్యత, క్లౌడ్ సర్వీసులు, లాభదాయకత లక్ష్యాలు, అలాగే ఆర్థిక వృద్ధి మందగమనం ఇవన్నీ కలిసి ఉద్యోగాల కోతలకు దారి తీసినట్లు నివేదిక పేర్కొంది.సిలికాన్ వ్యాలీ నుంచి బెంగళూరు వరకు.. ప్రపంచంలోని అనేక టెక్ కంపెనీలు ఉద్యోగులను భారీగా తొలగించాయి. ఇంటెల్ సంస్థ ఈ ఏడాదిలోనే అత్యధికంగా 24,000 మందిని ఉద్యోగం నుంచి తీసేసింది. ఇది ఆ సంస్థ మొత్తం సిబ్బందిలో 22 శాతానికి సమానం. ఇక ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ 14,000 మంది కార్పొరేట్ ఉద్యోగులను తొలగించింది. మైక్రోసాఫ్ట్, మెటా, గూగుల్ వంటి కంపెనీలు కూడా వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి.

# ప్రభుత్వం బాధ్యత వహించాలి

**- రైతుల నష్టానికి..**
**- నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి : కవిత డిమాండ్**

**వేద న్యూస్, ఆదిలాబాద్ :**




జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదిలాబాద్ జిల్లాలోని చనాకా -కొరటా ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించిన ఆమె, ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 50 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు 90 శాతం వరకు పూర్తయినా, గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోయిందని ఆమె పేర్కొన్నారు. ప్రాజెక్టు కోసం తవ్విన కాల్వల్లో వరద నీళ్లు ఉప్పొంగి రైతుల పంటలు నష్టపోతున్నాయని ఆమె తెలిపారు. ఇది ప్రభుత్వ నిర్వీర్యతకు నిదర్శనమని కవిత విమర్శించారు. కొరట గ్రామంలోని నిర్వాసితులు ఇంకా పరిహారం కోసం ఎదురుచూస్తున్నారని, మొత్తం 213 మంది నిర్వాసితులకు తక్షణమే న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. "ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయరాదు" అని కవిత స్పష్టం చేశారు.

# సైబర్ నేరాలపై సుప్రీం ఆగ్రహం..!

**- డిజిటల్ అరెస్టుపై కఠిన చర్యలు: సుప్రీంకోర్టు**

**వేద న్యూస్, డెస్క్:**



దేశవ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న సైబర్ నేరాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు పేరుతో బాధితులు సుమారు మూడు వేల కోట్లు కోల్పోవడం షాకింగ్‌గా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసుల్లో కఠినమైన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.


సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమను భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వ ప్రతినిధులుగా పరిచయం చేసుకుని బాధితులను బెదిరిస్తున్నారని తెలిపింది. ఆడియో, వీడియో కాల్స్ ద్వారా బాధితులను భయభ్రాంతులకు గురి చేసి, బలవంతంగా డబ్బులు చెల్లించేలా ఒత్తిడి తెస్తున్నారని కోర్టు పేర్కొంది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ కేసులపై విచారణ చేపట్టింది. ఈ అంశంపై సూచనలు అందించేందుకు అమికస్ క్యూరీని నియమించింది. కేంద్ర హోంశాఖ, సీబీఐ సమర్పించిన నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుల ద్వారా సైబర్ నేరగాళ్లు పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడం అత్యంత ఆందోళనకరమని ధర్మాసనం పేర్కొంది. బాధితుల్లో వృద్ధులు కూడా ఉన్నారని, ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు కఠిన ఆదేశాలు ఇవ్వకపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని తెలిపింది.

భద్రతా సంస్థలను న్యాయ ఆదేశాల ద్వారా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇలాంటి నేరాలపై ఉక్కుపాదం మోపాలని కోర్టు సూచించింది. ఈ కేసులపై నవంబర్ 10న మళ్లీ విచారణ జరగనుంది. సీబీఐ సమర్పించిన నివేదికలో నేరగాళ్లు విదేశీ ప్రాంతాల నుండి ఈ రకమైన నేరాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నట్టు జస్టిస్ సూర్యకాంత్ వెల్లడించారు. కేంద్రం, సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. హోంశాఖకు చెందిన సైబర్ విభాగం ఈ కేసులను చూసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఒక వృద్ధ మహిళ ఫిర్యాదుతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. తప్పుడు కోర్టు ఆదేశాలు చూపిస్తూ నేరగాళ్లు ఆమెను మోసం చేశారని, కోటికిపైగా మొత్తాన్ని లాక్కున్నారని ఆమె పేర్కొంది. సీబీఐ, ఈడీ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్ ద్వారా బెదిరించారని తెలిపింది. ఈ ఘటనపై అంబాలాలో రెండు కేసులు నమోదు అయ్యాయి.

# నైజీరియాపై సైనిక చర్యకు అమెరికా సిద్ధం

**- క్రైస్తవుల హత్యలపై ట్రంప్ ఆగ్రహం**

**వేద న్యూస్ డెస్క్:**



నైజీరియాలో క్రైస్తవులపై జరుగుతున్న హత్యలతో అమెరికా ఆగ్రహావేశానికి లోనైంది. ఆ దేశంలో కొనసాగుతున్న మతపరమైన హింసను అరికట్టేందుకు అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనుకాడబోమని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఫ్లోరిడా నుంచి వాషింగ్టన్‌కు ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో తిరుగు ప్రయాణం చేస్తూ ఆయన విలేకరులతో మాట్లాడారు. ట్రంప్ మాట్లాడుతూ.. "నైజీరియాలో క్రైస్తవులను రికార్డు స్థాయిలో చంపుతున్నారు. ఇది భరించలేని స్థితి. ఆ దాడులను ఆపేందుకు మేము తగిన చర్యలు తీసుకుంటాం. సైనిక చర్య అవసరమైతే అందుకు సిద్ధమయ్యాం" అని వ్యాఖ్యానించారు. అవసరమైతే వైమానిక దాడులు లేదా అమెరికా బలగాలను పంపించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్టు కీలక సంకేతాలు ఇచ్చారు. ఇటీవల అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన "మత స్వేచ్ఛ ఉల్లంఘిస్తున్న దేశాల జాబితా"లో నైజీరియాను చేర్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చైనా, రష్యా, పాకిస్థాన్, ఉత్తర కొరియా వంటి దేశాలతో పాటు నైజీరియాను కూడా ప్రత్యేక ఆందోళన కలిగించే దేశంగా గుర్తించినట్లు తెలిపారు.

మరోవైపు, అమెరికా హెచ్చరికలపై నైజీరియా ప్రభుత్వం స్పందిస్తూ ఇస్లామిక్ ఉగ్రవాదులను అరికట్టడంలో అమెరికా సహాయాన్ని స్వాగతిస్తామని, అయితే తమ దేశ ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని కోరింది. గత కొన్ని దశాబ్దాలుగా నైజీరియాలో మత ఘర్షణలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా బోకో హరామ్, ఫులానీ మిలిటెంట్స్ వంటి ఇస్లామిక్ తీవ్రవాద సంస్థలు 2009 తర్వాత నుంచి క్రైస్తవ గ్రామాలు, చర్చిలను లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నాయి. వివిధ అంతర్జాతీయ నివేదికల ప్రకారం ఇప్పటివరకు 45,000 మందికి పైగా క్రైస్తవులు ప్రాణాలు కోల్పోగా, వేలాది చర్చిలు నేలమట్టమయ్యాయి. ట్రంప్ వ్యాఖ్యలతో నైజీరియాలోని పరిస్థితులపై అంతర్జాతీయ స్థాయిలో మరోసారి చర్చ మొదలైంది. మానవ హక్కుల సంస్థలు కూడా అమెరికా చర్యకు మద్దతు తెలుపుతున్నాయి.

# 'సంజీవని'లో చక్కటి వైద్య సేవలు

**- అందుబాటులో ఐసీయూ, వెంటిలేటర్, డయాలసిస్ సేవలు**

**వేద న్యూస్, జమ్మికుంట:**



జమ్మికుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు చక్కటి వైద్య సేవలందిస్తున్నారు. జనం డయాలసిస్ కోసం వరంగల్, కరీంనగర్, హనుమకొండ , హైదరాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్లకుండా జమ్మికుంటలోని సంజీవని ఆస్పత్రిలో అందుబాటులోకి తీసుకొచ్చారు. సదరు ఆస్పత్రిలో ఐసీయూ, వెంటిలేటర్, డయాలసిస్ సేవలు అందిస్తున్నట్టు ఎండీ జనరల్ ఫిజీషియన్, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ ఊడుగుల సురేశ్, ఎంఎస్ జనరల్ సర్జన్, ఎఫ్ఎంఏఎస్ డాక్టర్ అనిత ఊడుగుల తెలిపారు.

**- హెల్త్‌పై ఫోకస్ మస్ట్**

దేశంలోనే తెలంగాణలో అత్యధికంగా కిడ్నీ సమస్యలున్న పేషెంట్స్ ఉన్నట్టు ఇటీవల ఓ అధ్యయనంలో వెల్లడయింది. ప్రతీ వంద మందిలో ఏడుగురికి కిడ్నీ సంబంధిత సమస్యలున్నట్టు తేలింది. ఈ నేపథ్యంలోనే ప్రతీ ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాని డాక్టర్ ఊడుగుల సురేశ్, డాక్టర్ ఊడుగుల అనిత వెల్లడించారు. ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా చిన్న వయసులోనే బీపీ, షుగర్ సమస్యలు వస్తున్నాయని.. ఫలితంగా కిడ్నీల మీద వాటి ప్రభావం పడే అవకాశాలు ఉంటున్నాయని చెప్పారు. అవి కంట్రోల్ దాటి ప్రభావం చూపితే డయాలసిస్ వరకు పేషెంట్స్ వెళ్లే ప్రమాదముంటుందని తెలిపారు. ఎవరైనా సరే అనారోగ్య సమస్య వస్తే సొంత వైద్యానికి ప్రాధాన్యతను ఇవ్వకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించడం ఉత్తమమని స్పష్టం చేశారు. ప్రతీ చిన్న అనారోగ్య సమస్యకు పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్స్, యాంటీ బయాటిక్స్ మాత్రలు సొంతంగా వాడటం మంచిది కాదని డాక్టర్ సురేశ్ చెప్పారు.

# వివో కొత్త ఫోన్ లాంచ్.. తక్కువ ధరకే హై క్వాలిటీ!

డెస్క్ : ప్రస్తుతం చాలా వరకు స్మార్ట్ ఫోన్ కంపెనీలు తక్కువ ధరలోనే వాటర్, డస్ట్ రెసిస్టెన్స్ ఫీచర్‌తోపాటు భారీ బ్యాటరీ, మిలిటరీ గ్రేడ్ క్వాలిటీ కలిగిన ఫోన్లను రూపొందించి వినియోగదారులకు అందిస్తున్నాయి. అందులో భాగంగానే వినియోగదారులు కూడా అలాంటి ఫోన్లను కొనుగోలు చేసేందుకే ఆసక్తిని చూపిస్తున్నారు. ఇక ఇదే కోవలో వివో కూడా మరో నూతన స్మార్ట్ ఫోన్‌ను భారత మార్కెట్‌లో లాంచ్ చేసింది. వై19ఎస్ 5జి పేరిట ఈ ఫోన్‌ను విడుదల చేశారు. వై సిరీస్‌లో వివో విడుదల చేసిన లేటెస్ట్ ఫోన్ ఇదే కావడం విశేషం. ఈ ఏడాది వై19ఇ 4జి పేరిట ఓ ఫోన్‌ను లాంచ్ చేయగా, ఇప్పుడు వై19ఎస్ 5జి ఫోన్‌ను రిలీజ్ చేశారు. ఈ ఫోన్‌లో పలు అద్భుతమైన ఫీచర్లను అందిస్తున్నారు. ధర కూడా చాలా తక్కువగానే ఉండడం విశేషం.భారీ బ్యాటరీ..

వివో వై19ఎస్ 5జి ఫోన్‌లో 6.74 ఇంచుల డిస్‌ప్లేను ఏర్పాటు చేశారు. ఇది హెచ్‌డీ ప్లస్ రిజల్యూషన్‌ను, 90 హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌ను కలిగి ఉంది. కనుక డిస్‌ప్లే క్వాలిటీగా ఉంటుందని చెప్పవచ్చు. అద్భుతమైన దృశ్యాలను డిస్‌ప్లేపై వీక్షించవచ్చు. ఈ ఫోన్‌లో ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఆక్టాకోర్ ప్రాసెసర్‌ను ఏర్పాటు చేశారు. 6జీబీ వరకు ర్యామ్ లభిస్తుంది. ర్యామ్‌ను అదనంగా మరో 6జీబీ వరకు వర్చువల్‌గా పెంచుకునే వీలు కల్పించారు. అందువల్ల ఫోన్ వేగవంతమైన ప్రదర్శనను ఇస్తుంది. ఇక ఈ ఫోన్‌లో ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్ లభిస్తుంది. వెనుక వైపు 13 మెగాపిక్సల్ కెమెరాను ఇచ్చారు. ముందు వైపు 5 మెగాపిక్సల్ కెమెరా ఉంది. ఈ ఫోన్‌లో 6000ఎంఏహెచ్ భారీ కెపాసిటీ ఉన్న బ్యాటరీని ఏర్పాటు చేశారు. దీనికి 15 వాట్ల ఫాస్ట్ చార్జింగ్‌కు సపోర్ట్ లభిస్తుంది. అందువల్ల బ్యాటరీ వేగంగా చార్జింగ్ కూడా అవుతుంది.

ఈ ఫోన్‌ను 4జీబీ, 6జీబీ ర్యామ్, 64జీబీ, 128జీబీ స్టోరేజ్ ఆప్షన్లలో లాంచ్ చేశారు. మెమొరీని కార్డు ద్వారా 2టీబీ వరకు పెంచుకోవచ్చు. డ్యుయల్ సిమ్ వేసుకోవచ్చు. రెండు సిమ్ కార్డులు, ఒక మైక్రో ఎస్‌డీ కార్డుకు మొత్తం కలిపి 3 వేర్వేరు స్లాట్లను ఇచ్చారు.

వేద న్యూస్

మంగళవారం నవంబర్ 04, 2025

# భారత క్రీడల్లో మహిళల ఎదుగుదల

**వేద న్యూస్ డెస్క్:**

భారతీయ మహిళలు ఇకపై వంటింటికే పరిమితం కాలేదని, ప్రపంచ వేదికలపై తామెంత శక్తివంతంగా నిలబడగలమో నిరూపిస్తున్నారు. ఒకప్పుడు క్రీడలలో మహిళలకు అవకాశాలు తక్కువగా ఉన్నా, నేడు వారి ప్రతిభ అంతర్జాతీయ స్థాయిలో మెరిసిపోతోంది. పీవీ సింధు, మేరీ కోమ్, సానియా మిర్జా, సాక్షి మాలిక్, మిథాలీ రాజ్, స్మృతి మంధాన వంటి పేర్లు నేడు ప్రతి భారతీయునికి గర్వకారణమయ్యాయి. వీరంతా తమ కృషితో మాత్రమే కాదు, పట్టుదలతో, ధైర్యంతో, సంకల్పంతో క్రీడా రంగంలో కొత్త చరిత్ర రాశారు. ఒకప్పుడు మహిళలకు క్రీడా రంగంలో సౌకర్యాలు లేని పరిస్థితి ఉండగా, ఇప్పుడు మహిళా క్రీడాకారిణుల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రాలు, ప్రోత్సాహక పథకాలు అందుబాటులోకి వచ్చాయి.

భారత క్రీడా చరిత్రలో మేరీ కోమ్ ఆరుసార్లు ప్రపంచ చాంపియన్ కావడం, పీవీ సింధు ఒలింపిక్స్‌లో రెండు పతకాలు గెలవడం, మిథాలీ రాజ్ భారత మహిళా క్రికెట్ జట్టును అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడం వంటి విజయాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ఈ విజయాలు తర్వాతి తరాలకు దారినీ చూపాయి. గ్రామీణ ప్రాంతాల నుండి కూడా అనేక యువతులు క్రీడల్లో అడుగుపెడుతూ, దేశానికి కీర్తి తెస్తున్నారు.

ప్రభుత్వం కూడా "ఖేలో ఇండియా", "టార్గెట్ ఒలింపిక్ పాడియం" వంటి పథకాల ద్వారా మహిళా క్రీడాకారిణులకు అవసరమైన మద్దతు అందిస్తోంది. అయితే ఇంకా పలు ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులు, సామాజిక పరిమితులు మహిళలను వెనక్కి లాగుతున్నాయి. ఈ అడ్డంకులు తొలగితే భారత మహిళలు ప్రపంచ క్రీడా రంగాన్ని శాసించే స్థాయికి చేరతారు. క్రీడలు మహిళలకు కేవలం గెలుపు మాత్రమే కాకుండా, స్వాభిమానానికి ప్రతీక. ఈ దిశగా మన సమాజం, కుటుంబాలు మహిళలకు మరింత మద్దతు ఇస్తే, "భారతీయ మహిళ" అనే పేరు ప్రపంచ క్రీడా రంగంలో మరింత ప్రతిష్ఠాత్మకంగా మారడం ఖాయం.

# కర్ణాటక సీఎం మార్పు చర్చలపై సిద్ధరామయ్య అసహనం

**వేద న్యూస్ డెస్క్:**



కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై మీడియా తరచూ ప్రశ్నలు లేవనెత్తడం సీఎం సిద్ధరామయ్యకు చిరాకు తెప్పించింది. "ముఖ్యమంత్రి మార్పు గురించి పార్టీ అధిష్ఠానం మీకు చెప్పిందా?" అని జర్నలిస్టులు అడగగా, ఆయన ఆగ్రహంతో స్పందించారు. ఇలాంటి అంశాలపై కొందరు ఎప్పుడూ ఏదో చెబుతుంటారని, ఆ మాటలను పట్టించుకోవద్దని స్పష్టం చేశారు. ప్రజల కంటే మీడియా ఎక్కువ ఆసక్తి చూపుతోందని విమర్శించిన ఆయన, "ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి నాయకులు ఏదైనా అధికారికంగా చెప్పినప్పుడే నేను మాట్లాడతాను" అని స్పష్టంచేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై పార్టీ అధిష్ఠానంతో చర్చిస్తామని తెలిపారు. ఇదే సమయంలో పార్టీ వర్గాల ప్రకారం నవంబర్ 11న డిప్యూటీ సీఎం డీ.కె. శివకుమార్ ఢిల్లీకి వెళ్లనుండగా, 15న సిద్ధరామయ్య కూడా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని కలవనున్నట్లు సమాచారం. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో సీఎం మార్పు ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి.

# దేశ గర్వం.. మేజర్ సోమనాథ్ శర్మ వీరగాథ

**డెస్క్ :** భారత రక్షణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన పేరు మేజర్ సోమనాథ్ శర్మ. ఆయన పేరు చెప్పగానే ప్రతి భారతీయుని మనసులో గౌరవం, దేశభక్తి కలగలసి వెలిసిపోతాయి. దేశ సార్వభౌమత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన తొలి వీరుడిగా ఆయన పేరు పరమ్ వీర్ చక్ర చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయింది. 1947లో కాశ్మీర్‌లో జరిగిన మొదటి ఇండో-పాక్ యుద్ధంలో ఆయన ప్రదర్శించిన ధైర్యం నేటికీ సైనిక చరిత్రలో బంగారు అక్షరాలతో చెక్కబడి ఉంది. మేజర్ సోమనాథ్ శర్మ 1923 జనవరి 31న హిమాచల్ ప్రదేశ్‌లోని డడోనాలో జన్మించారు. ఆయన తండ్రి అమర్నాథ్ శర్మ ఇండియన్ ఆర్మీకి చెందిన మెజర్ జనరల్ హోదాలో ఉన్నారు. చిన్నతనం నుంచే సోమనాథ్‌లో దేశసేవ పట్ల ఆసక్తి కలిగింది. సైనిక కుటుంబంలో పెరిగినందున ఆయనకు శౌర్యం, క్రమశిక్షణ, దేశాభిమానం సహజ గుణాలుగా మారాయి. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పూర్తిచేసిన తర్వాత కుమావు రెజిమెంట్‌లో చేరారు. యుద్ధానికి ముందు జరిగిన అఘోరమైన కాశ్మీర్ సంక్షోభంలో ఆయన పాత్ర అసాధారణమైనది.

1947 అక్టోబరులో పాకిస్తాన్ నుంచి తెర్రర్ దాడులు ప్రారంభమయ్యాయి. కాశ్మీర్‌ను తమ కబ్జాలోకి తీసుకోవాలన్న ప్రయత్నంలో శత్రువులు గిరిజన మిలీషియా పేరుతో సైన్యాన్ని పంపారు. ఈ పరిస్థితుల్లో భారత సైన్యం తక్షణమే స్పందించగా, ఆ ఆపరేషన్‌లో ముందుండి పోరాడింది మేజర్ సోమనాథ్ శర్మ ఆధ్వర్యంలోని 4వ కుమావు బెటాలియన్. నవంబర్ 3న బడ్గామ్ ప్రాంతంలో ఆయన బెటాలియన్‌పై శత్రువులు విపరీతంగా దాడి చేశారు. సంఖ్యలో ఎక్కువగా ఉన్నా, ఆయుధ శక్తిలో తక్కువగా ఉన్నా, సోమనాథ్ శర్మ వెనుకడుగు వేయలేదు. ఆయన ధైర్యం, నాయకత్వం సైనికులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది.

యుద్ధం తీవ్రస్థాయికి చేరుకున్న సమయంలో ఆయన ఒక మోర్టార్ బాంబు దెబ్బతో గాయపడ్డారు. చేతులు నశించినా, తాను యుద్ధభూమి విడిచి వెళ్లకూడదని నిర్ణయించుకున్నారు. తన రేడియో ద్వారా ఆఖరి సందేశం పంపించారు "శత్రువు మన ముందే ఉంది, నా సైనికులు వీరోచితంగా పోరాడుతున్నారు. మనం చివరి వరకు యుద్ధం చేస్తాం. నా ప్రాణం పోయినా, భారతదేశం గెలుస్తుంది."

అదే ఆయన చివరి మాట. కొద్దిసేపటికే ఆయన యుద్ధభూమిలో వీర మరణం పొందారు. కానీ ఆయన ధైర్యంతో శత్రు సైన్యం వెనక్కి తగ్గి, కాశ్మీర్ భారత ఆధీనంలో కొనసాగింది. ఆ పోరాటం భారతదేశ భౌగోళిక ఏకతను కాపాడిన చారిత్రక మలుపుగా నిలిచింది.

మేజర్ సోమనాథ్ శర్మ మరణానంతరం దేశం ఆయనకు అత్యున్నత గౌరవంగా పరమ్ వీర్ చక్ర ప్రదానం చేసింది. ఇది భారత రక్షణ చరిత్రలో మొదటి పరమ్ వీర్ చక్ర అవార్డు. ఆయన కుటుంబం త్యాగానికి ప్రతీకగా నిలిచింది. ఆయన చెల్లెలు, సోదరులు కూడా తరువాత భారత సైన్యంలో కీలక పదవులు చేపట్టడం గమనార్హం.

సోమనాథ్ శర్మ వీరగాథ మనకు చెబుతోంది ః దేశభక్తి అనేది మాటలలో కాదు, కర్తవ్య నిబద్ధతలో ఉంటుందని. శత్రువు చేతిలో మృతిని చూసి భయపడకుండా, ధర్మం కోసం త్యాగం చేయడం మన జాతి స్ఫూర్తికి సాక్ష్యం. ఈ తరం యువత మేజర్ శర్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. ఆయనలాంటి సైనికుల వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం. భారత సైనికుడి యూనిఫాం కేవలం గౌరవానికి ప్రతీక కాదు, అది త్యాగం, ధైర్యం, దేశసేవకు ప్రతిజ్ఞ. మేజర్ సోమనాథ్ శర్మ ఈ సత్యాన్ని తన రక్తంతో రాసి చూపించారు. ప్రతి నవంబర్ 3న దేశం ఆయనను స్మరించుకుంటుంది, కానీ ఆయన స్ఫూర్తి మాత్రం ప్రతీరోజూ మన హృదయాల్లో నిలిచిపోవాలి. "దేశం కోసం ప్రాణం ఇచ్చిన వారు అమరులుబీ వారి త్యాగమే మన స్వేచ్ఛకు మూలం." మేజర్ సోమనాథ్ శర్మ పేరు ఆ అమరులలో అగ్రగామి. ఆయనను స్మరించడం అంటే దేశభక్తిని గౌరవించడం.

## - సామాజిక చైతన్య స్వరమంతటా..

# కవి వరవరరావు



**డెస్క్ :** తెలుగు సాహిత్య ప్రపంచంలో విప్లవ గీతాలకు రూపమిచ్చిన ప్రఖ్యాత కవి, రచయిత, సామాజిక చైతన్యవేత్త పెండ్యాల వరవరరావు ఈరోజు పుట్టినరోజు. 1940 నవంబర్ 3న వరంగల్ జిల్లా చిన్నపెండ్యాల గ్రామంలో జన్మించిన ఆయన, కవిత్వం ద్వారా సమాజంలోని అసమానతలపై గళమెత్తిన వ్యక్తిగా గుర్తింపు పొందారు.

పాఠశాల ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించిన ఆయన, తర్వాత కాలంలో కవిత్వం, విమర్శ, జర్నలిజం రంగాల్లో అడుగుపెట్టారు. సాహిత్యాన్ని సమాజ మార్పుకు ఆయుధంగా మార్చిన కవి వరవరరావు, తెలుగు ప్రజా సాహిత్య చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించారు. 'విశాదరేఖలు', 'స్వాతంత్ర్య సమర యోధులు', 'మార్పు కోసం మాటలు', 'సహజ సాహిత్యం' వంటి ఎన్నో రచనలు ఆయన కలం నుంచి వెలువడ్డాయి.

1970 దశకంలో నక్సలైట్ ఉద్యమాల సమయంలో ఆయన కవిత్వం ప్రజల ఆవేదనను ప్రతిబింబించింది. న్యాయం కోసం, సామాజిక సమానత్వం కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన కవిత్వం నిరంతరంగా పోరాడింది. ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయాల కారణంగా ఎన్నో సార్లు అరెస్టుకూ గురైనప్పటికీ, ఆయన ఆలోచనలను ఎవ్వరూ అణగదొక్కలేకపోయారు. వరవరరావు స్థాపించిన "విశాద" (విశాలాంధ్ర సాహిత్య దళం) వేదిక ద్వారా ఎన్నో కొత్త కవులు, రచయితలు వెలుగులోకి వచ్చారు. సాహిత్యానికి ప్రజాస్వామ్య విలువలు, సామాజిక అవగాహన చేకూర్చిన ఆయన, రచనలతో కాదు, తన జీవన విధానంతోనూ యువతకు ప్రేరణగా నిలిచారు.

తెలుగు సాహిత్యంలో సత్యం, సామాజిక న్యాయం, విప్లవం అనే మూడు మూల్యాలను ప్రతిబింబించిన వరవరరావు, ఇప్పటికీ కవిత్వాన్ని మార్పు సాధనంగా నమ్ముతూనే ఉన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా సాహిత్య వర్గాలు, అభిమానులు, సామాజిక కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సాహిత్యం సమాజానికి అద్దం కానీ వరవరరావు దాన్ని "సమాజ మార్పుకు పిలుపు"గా మలచిన కవి. ఆయన కలం నుంచి పుట్టిన ప్రతి పాదం, న్యాయం కోసం పలికే గళమై నిలిచింది.

# క్రికెట్ ఇక జెంటిల్మన్ గేమ్ కాదు


**వేద న్యూస్ డెస్క్:**




భారత మహిళల క్రికెట్ జట్టు చిరకాల స్వప్నాన్ని సాకారం చేసింది హర్మన్‌ప్రీత్ కౌర్. పదహారేళ్ల కెరీర్లో ఎన్నో ఆటుపోట్లు, వరల్డ్ కప్ ఓటములను ఎదుర్కొన్న ఆమె చివరకు స్వదేశంలోనే మహా విజయాన్ని అందుకుంది. మహిళా క్రికెట్‌లో సువర్ణయుగానికి నాంది పలికిన ఈ కెప్టెన్ నాయకత్వం గురించి ఎంత చెప్పినా తక్కువే. చిన్నప్పటి నుంచీ క్రికెట్టే శ్వాసగా బతికిన హర్మన్‌ప్రీత్ వరల్డ్ కప్ విజయానంతరం విమర్శకులకు పరోక్షంగా సమాధానమిచ్చింది. 'క్రికెట్ అనగానే జెంటిల్మన్ గేమ్' అనే మాట ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. అయితే, ఈ మాటకు ఇక అర్థమే లేదని హర్మన్‌ప్రీత్ తన తాజా పోస్ట్‌తో స్పష్టంచేసింది. వరల్డ్ కప్ ట్రోఫీని కౌగిలించుకుని నిద్రిస్తున్న ఫోటోను ఆమె సోషల్ మీడియాలో పంచుకుంది. ఆమె ధరించిన టీషర్ట్‌పై "క్రికెట్ అనేది జెంటిల్మన్ గేమ్" అనే వాక్యం కొట్టేసి, దాని కింద "ప్రతిఒక్కరి ఆట" అని రాసి ఉంది. ఈ ఒక్క ఫోటో ద్వారానే 'క్రికెట్ అనేది కేవలం పురుషుల ఆట కాదు, మహిళలదీ అదే సమాన హక్కు ఉన్న రంగం' అనే సందేశాన్ని హర్మన్‌ప్రీత్ ఘాటుగా చెప్పింది. మహిళా క్రికెటర్లు కూడా అద్భుతాలు చేయగలరని, ఇకనైనా వారిని చిన్నచూపు చూడరాదని ఆమె తన స్టైల్లో స్పష్టం చేసింది.

ఆదివారం దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో టీమిండియా చరిత్ర సృష్టించింది. తొలిసారిగా వన్డే వరల్డ్ కప్‌ను కైవసం చేసుకున్న భారత మహిళల జట్టును కెప్టెన్‌గా విజయపథంలో నడిపిన హర్మన్‌ప్రీత్ దేశానికి మూడో వరల్డ్ కప్‌ను అందించిన కెప్టెన్‌గా చరిత్రకెక్కింది. విజయానంతరం ఆమె 2011 విజేత ధోనీ తరహాలో గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద ట్రోఫీతో ఫొటోలకు పోజిచ్చి అభిమానుల హృదయాలు దోచుకుంది.

# మార్కెట్లు చికాకులో.. సూచీలు ఫ్లాట్



**డెస్క్ :** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఊగిసలాటల నడుమ స్థిరంగా ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు మధ్యలో లాభాల్లోకి దూసుకెళ్లినా, మధ్యాహ్నం మళ్లీ నష్టాలను చవిచూశాయి. చివరి సెషన్‌లో కొంత కోలుకోవడంతో భారీ పతనాన్ని తప్పించుకున్నాయి. ముంబయి స్టాక్ ఎక్స్ఛేంజ్ సెన్సెక్స్ 83,835 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో 83,609 కనిష్టాన్ని తాకింది. అనంతరం 84,127 గరిష్టానికి చేరి, చివరికి 39 పాయింట్ల లాభంతో 83,978 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ 41 పాయింట్లు పెరిగి 25,763 వద్ద స్థిరపడింది.

మార్కెట్‌లో మొత్తం 2,144 షేర్లు లాభపడగా, 1,896 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సూచీ 0.6 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.7 శాతం లాభపడ్డాయి రంగాల వారీగా ఫార్మా, టెలికాం, రియాల్టీ, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు 1 నుండి 2 శాతం వరకు పెరిగాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, అపోలో హాస్పిటల్స్, ఎస్‌బీఐ, టాటా కన్స్యూమర్ లాభాలను నమోదు చేశాయి. మారుతి సుజుకి, ఐటీసీ, టీసీఎస్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఎల్అండ్‌టీ నష్టపోయాయి.

# పాన్ లింక్ చేయకపోతే జనవరి నుంచి డీయాక్టివ్

**వేద న్యూస్ డెస్క్:**




దేశంలోని ప్రతి పన్ను చెల్లింపుదారుడికి పాన్ కార్డు అత్యంత కీలకం. పన్ను రిటర్నులు దాఖలు చేయడం, బ్యాంకు ఖాతాలు ప్రారంభించడం, పెద్ద మొత్తంలో లావాదేవీలు నిర్వహించడం వంటి అనేక ఆర్థిక కార్యక్రమాలకు పాన్ తప్పనిసరి. అయితే, పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయడం ఇప్పటికీ పూర్తిచేయని వారు ఉన్నారు. ఇలాంటి వారు ఇక ఆలస్యం చేయకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పాన్, ఆధార్‌లను లింక్ చేయాలని ప్రభుత్వం ఇప్పటికే అనేకసార్లు సూచించింది. ఈ ప్రక్రియకు గడువును కూడా పలుమార్లు పొడిగించింది. ఇప్పుడు తాజా గడువు 2025 డిసెంబర్ 31 వరకు మాత్రమే ఉంది. ఈ తేదీ వరకు లింక్ చేయకపోతే, 2026 జనవరి 1 నుంచి మీ పాన్ కార్డు డీయాక్టివ్ అవుతుంది. దీంతో పన్ను, బ్యాంకింగ్, పెట్టుబడులకు సంబంధించిన అన్ని కార్యకలాపాలు ఆగిపోవచ్చు.

నిపుణులు చెబుతున్నట్లు ఒక చిన్న నిర్లక్ష్యం మీ ప్రధాన ఆర్థిక ప్రణాళికలకు ఆటంకం కలిగించవచ్చు. కాబట్టి సమయానికి పాన్-ఆధార్ లింక్ ప్రక్రియ పూర్తిచేయడం మంచిది. మీ పాన్-ఆధార్ లింక్ స్థితి తెలుసుకోవాలంటే, ఆదాయపు పన్ను శాఖ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి "లింక్ ఆధార్ స్థితి" ఎంపికపై క్లిక్ చేయండి. పాన్, ఆధార్ నంబర్లను నమోదు చేసిన వెంటనే లింక్ వివరాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. ముఖ్యమైన ఈ పని కొద్ది నిమిషాల వ్యవధిలోనే పూర్తవుతుంది. ఇప్పుడే లింక్ చేసి భవిష్యత్ ఇబ్బందులను నివారించండి.